# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | బుధవారం 9 సెప్టెంబర్ 2026


# యువతకు తొలిమెట్టు ఉద్యోగం..!!

....ప్రతిభకు ఉద్యోగం - నైపుణ్యానికి అవకాశం.

...ధర్మవరంలో మెగా జాబ్ మేళా ఘన విజయం

....మెగా జాబ్ మేళాకు భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత.

....ధర్మవరంలో 135 కంపెనీలతో మెగా జాబ్ మేళా -- 1,146 మందికి పైగా ఉద్యోగాల జాతర.

...వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలి....మంత్రి సత్యకుమార్ యాదవ్.

...ధర్మవరం యువతకు ఉపాధి అవకాశాల గమ్యస్థానంగా సత్యసాయి జిల్లా -- జి. సతీష్ రెడ్డి

....రాబోయే రోజుల్లో సత్యసాయి జిల్లాలో వేలాది ఉద్యోగ అవకాశాలు...జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్.




# ప్రతి కూల వార్తలకు తక్షణ స్పందన..!!

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి**

**ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ స్పందన**

**సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలి**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**







పుట్టపర్తి, సెప్టెంబర్ 08 సీమ వార్త.

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం సాయంత్రం జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఆయా కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్--2026పై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్-2026లో జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ప్రతికూల వార్తలపై తక్షణ స్పందన**

ప్రజా సమస్యలకు సంబంధించిన ప్రతికూల వార్తలు పత్రికలు, మీడియాలో వచ్చిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి**

గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రాథమిక ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

**తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు**

లిప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి పారిశుధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.

**పీఎం సూర్య ఘర్, గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**

లిపీఎం సూర్య ఘర్ పథకం అమలును మరింత ప్రోత్సహించాలని, అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పేదల గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.

**సర్ -2026, ఇగోట్ కర్మయోగి వినియోగం**

లిసర్ -2026 ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే సిబ్బంది నైపుణ్యాభివృద్ధి, ఈ-లెర్నింగ్ కోసం ' కర్మయోగి' పోర్టల్‌ను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకునేలా చర్యలు - మిగతా3లో

# ప్రకృతిని ప్రేమిద్దాం... మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం..!!

....మట్టి గణపతిని చేద్దాం.. కాలుష్యాన్ని తగ్గిద్దాం

....మట్టి గణపతి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





పుట్టపర్తి, సెప్టెంబర్ 08 సీమ వార్త.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన "మట్టి గణపతిని చేద్దాం.. కాలుష్యాన్ని తగ్గిద్దాం" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ), రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. పర్యావణానికి హాని కలిగించని మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు.మట్టి గణపతినే పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి -- మీకు నా ఆశీస్సులు. ప్రకృతిని ప్రేమిద్దాం.. మట్టి గణపతిని ప్రతిష్ఠిద్దాం" అని కలెక్టర్ ప్రజలకు సందేశం ఇచ్చారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా నిర్వహించాలని, విగ్రహాల నిమజ్జనం సమయంలో కాలుష్య నియంత్రణ మండలి సూచించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎఇ శశికళ, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తండాల పనులుపై తక్షణ చర్యలు ఉండాలి...!!

.....గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, పరిహార సమస్యలపై స్పందించాలి

.....ఏపీ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి ఆదేశం

.......కదిరి, నల్లచెరువు, ముదిగుబ్బ మండలాల్లో విస్తృత పర్యటన

.....ఛైర్మన్ వెంట 5 మంది సభ్యులు పి..వెంకటప్ప, జి.సునీత, కె.లక్ష్మీ, కె.సాయిరాం, కె.మల్లేశ్వరరావు.



## ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వం తయారు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ....



**గాండ్లపెంట, సెప్టెంబర్ 8 సీమవార్త.....**ఆధునిక సాంకేతిక తో ప్రభుత్వం తయారుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను మంగళవారం రెవిన్యూ అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని తుమ్మల బైలు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రెవెన్యూ అధికారులు క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామసభలోఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ లు పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరసింహులు, డిటి బాబురావు, సీనియర్ సహాయకులు జాఫర్ వలి, వీఆర్వో లు కిష్టప్ప, అమినుల్లా, రామ్మోహన్, రమణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి పై మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు.

ధర్మవరం సమస్యలు గాలికి వదిలేసి

తన సంపాదన కోసం వెళ్లిపోయాడు.

మున్సిపల్ ఎలక్షన్ల కోసం ఊర్లో అడుగు పెట్టాడు.

పదేళ్లు ఎమ్మెల్యేగా.. చెప్పుకోవడానికి ఒక్క ప్రాజెక్టు కూడా లేదు.

కేతిరెడ్డి గురించి మాట్లాడటం నా స్థాయికి తగదు.

మీడియాతో మాట్లాడిన మంత్రి సత్యకుమార్ యాదవ్.




**ధర్మవరం సెప్టెంబర్ 08 సీమ వార్త:**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై ధర్మవరం శాసనసభ్యులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ధర్మవరానికి తాను చేసిన అభివృద్ధి పనులను చెప్పుకోవడానికి ఒక్క ప్రాజెక్టు కూడా లేకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.రెండు సంవత్సరాల పాటు పేకాట ఆడుతూ, విదేశాలు తిరుగుతూ విలాసవంతమైన జీవితం అనుభవించి, మునిసిపల్ ఎన్నికలు దగ్గర పడటంతో రెండు నెలల పాటు విరామం తీసుకుని ధర్మవరం వచ్చినట్టుగా ఉందని సత్యకుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు.

## రొప్ప గ్రామంలోని శ్రీ తాడమ్మ దేవి ఆలయంలో దేవతల ఘనంగా ఊరేగింపు.



**పావగడ సెప్టెంబర్ 8 సీమ వార్త.** పావగడ: : రొప్ప గ్రామంలోని శ్రీ తాడమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో సోమవారం మరియు మంగళవారం వివిధ గ్రామాల ప్రసిద్ధ దేవతల సమ్మేళనంతో ఘనమైన ఊరేగింపు మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.నసనకోటకు చెందిన శ్రీ అతకల్లపట్నం పెదయ్యస్వామి, చెన్నెకొత్తపల్లికి చెందిన శ్రీ సూదినల్లప్ప స్వామి, అయ్యవారపల్లికి చెందిన శ్రీ గుట్టుకూరప్ప స్వామి, తాటిచర్లకు చెందిన శ్రీ ఆయలప్ప స్వామి మరియు శ్రీ యాలకుంట్ల గంగమ్మ దేవతలు తమ మూల ఆలయాల నుండి బయలుదేరి రొప్ప గ్రామంలోని శ్రీ తాడమ్మ ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు.ఆ తర్వాత రొప్ప గ్రామంలో డోలు నృత్యం, గొరవయ్య నృత్యం వంటి జానపద కళాబృందాలు మరియు మేళాలతో, గుడిగట్టు భక్తుల సమక్షంలో వివిధ దేవతల వైభవోపేతమైన ఊరేగింపు జరిగింది.మంగళవారం శ్రీ తాడమ్మ ఆలయం నుండి బయలుదేరిన ఊరేగింపు టోల్ గేట్ మీదుగా పట్టణంలోకి ప్రవేశించి, అక్కడి నుండి శనిమహాత్మ సర్కిల్ మార్గం గుండా కనక సర్కిల్ వరకు అంగరంగ వైభవంగా సాగింది.ఈ ధార్మిక మహోత్సవంలో గుడిగట్టు పరిధిలోని మరియు చుట్టుపక్కల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ దేవుని కృపకు పాత్రులయ్యారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు

## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 08 సీమవార్త :** రాప్తాడు మండలం యర్రగుంట కు కీ శే పప్పూరు నరసింహారెడ్డి (73) మంగళవారం వృద్ధాప్యం తో మరణించగా విశ్వదీప సేవా సంఘం సభ్యులు నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో వారు నేత్రధానం కి సహకరించినందున జిల్లా అందత్వ నివారణ సంస్థ, అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ డి.వై కుల్లాయప్ప,కంటి రెట్రావైల్ సెంటర్ వారి టెక్నీషన్ జి. రాఘవేంద్ర కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత భార్య లక్ష్మి నారాయణమ్మ,కుమారుడు విశ్వనాథ్ రెడ్డి,కోడలు లలిత,కుమార్తెలు ఉమాదేవి, మంజుల,అల్లుళ్ళు హరినాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి,తమ్ముడు పప్పూరు బయపురెడ్డి,మరదలు లక్ష్మీదేవి మరియు వారి కుటుంబ సభ్యులకు సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్,ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి సెక్రటరీ జుజారు రఘు, ధనుంజయ విశ్వదీప సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గుట్టూరులో ఉచిత వైద్య శిబిరం.



**పెనుకొండ సెప్టెంబర్ 8సీమవార్త.** మండల పరిధిలోని గుట్టూరులో మంగళవారం తిరుపతి కి చెందిన రమాదేవి సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రికి చెందిన డాక్టర్ మను ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్బంగా అక్కడ వచ్చిన 169 రోగులకు ఉచిత చికిత్స లు చేశారు. ఇందులో రిస్క్ ఉన్న 26 మంది రోగులను చికిత్ర నిమిత్తం తిరుపతికి తరలించారు. కార్యక్రమం లో బీజేపీ కార్యవర్గ సభ్యులు మధుసూదన్,నాయకులు మేకల రవి,వెంకటరాముడు, సుబధ్రమ్మ,మరళి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల దరఖాస్తుల పత్రాలను స్వర్ణ గ్రామ అధికారికి అందజేత



**మడకశిర సెప్టెంబర్ 8 సీమ వార్త** మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయతీ లో నూతన వితంతు వికలాంగుల వృద్ధులు అర్హులైన తదితర పింఛన్ ల దరఖాస్తు పత్రాలను స్వర్ణ గ్రామ అధికారికి క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు మంగళవారం అందించారు. మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయితీ లో స్వర్ణ గ్రామ కార్యాలయం లో కూటమి ప్రభుత్వం నూతన వితంతు వికలాంగుల వృద్ధుల తదితర పింఛన్ కు అర్హులైన వారి యొక్క దరఖాస్తు పత్రాలను స్వర్ణ గ్రామ అధికారి దేవరాజుల కు అర్హులైన పింఛన్ దారులు ధరఖాస్తు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు కూటమి నాయకులు నాగప్ప, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**లేపాక్షి సెప్టెంబర్ 9 సీను వార్త :** ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డులను మండలంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు అవార్డులందు కోవడం జరిగింది. అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయురాలు దేవిరమ్మ (బయాలజీ), సునీత (తెలుగు పండిట్) లను ఎంఈఓ నాగరాజు నాయక్, ఎస్ ఓ నీలిమ, ఉపాధ్యాయురాలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకోవడం కేజీబీవీ పాఠశాలకు గర్వకారణంగా ఉందని ఎంఈఓ ,ఎస్ ఓ కొనియాడారు. రానున్న రోజుల్లో విద్యార్థినుల విద్యా ప్రగతికి మరింతగా ఉపాధ్యాయులకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి.

**పెనుకొండ సెప్టెంబర్ 8 సీమవార్త.** అర్హులైన ప్రతి ఒక్క పింఛన్ దారులు కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ పథకానికి అప్లై చేసుకోవాలని కన్వీనర్ శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం--1, 2లలో కొత్త పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను టీడీపీ నాయకులు పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులకు పెన్షన్ ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలోని హౌస్ ట్యాక్స్, విద్యుత్ బిల్లుల నిబంధనలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలగిస్తున్నట్లు ప్రకటించిందని టీడీపీ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు తెలిపారు.



## వీఆర్ఏను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

- తీవ్రంగా గాయపడిన వీఆర్ఏ.. బెంగళూరు తరలించిన బంధువులు



**లేపాక్షి సెప్టెంబర్ 8 సీమ వార్త :** లేపాక్షి మండల కేంద్రంలోని ఎం జె పి స్కూల్ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం లేపాక్షి వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న రామకృష్ణ (56) వీఆర్ఏను వెనుకవైపు నుంచి వచ్చిన ఓ ప్రైవేటు బస్సు ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వీఆర్ఏ ముఖం కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన విషయాన్ని ప్రయాణికులు 108 కు సమాచారం అందించడంతో 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వీఆర్ఏను చికిత్సల నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం హిందూపురం వైద్యుల సూచన మేరకు బెంగళూరుకు వీఆర్ఏను బంధువులు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై నరేంద్ర తెలిపారు.

## రీసర్వే పూర్తి... అర్హులైన పట్టాదారులకు పాస్ పుస్తకాలు పంపిణీ......



**నంబులపూలకుంట:సెప్టెంబర్ 8 (సీమవార్త):** నంబులపులకుంట మండలం పెదబల్లి గ్రామంలో రీసర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హులైన పట్టాదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను తహసీల్దార్ లక్ష్మమ్మ, డిప్యూటీ తహసిల్దార్ దేవేంద్ర నాయక్ లు పంపిణీ చేశారు. గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఈ పాస్ పుస్తకాల పంపిణీ చేశారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా గ్రామంలోని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూముల విస్తీర్ణం, సరిహద్దులు, హక్కులకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించారు. అనంతరం భూ రికార్డులను నవీకరించి, రీసర్వే రికార్డులను సిద్ధం చేశారు. ఈ రికార్డుల ఆధారంగా అర్హులైన పట్టాదారులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర నాయక్ మాట్లాడుతూ రీసర్వే ద్వారా భూములకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూ రికార్డులను మరింత స్పష్టంగా, పారదర్శకంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. భూముల విస్తీర్ణం, సరిహద్దులు, యాజమాన్య హక్కులకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో సక్రమంగా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రీసర్వే అనంతరం సిద్ధమైన రికార్డుల ఆధారంగా అర్హత కలిగిన పట్టాదారులకు పాస్ పుస్తకాలను అందజేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు, భూ యజమానులు సంతోషం వ్యక్తం చేశారు. రీసర్వే ద్వారా భూములకు సంబంధించిన రికార్డుల్లో స్పష్టత రావడంతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. భూ రికార్డులను ఆధునిక విధానంలో నవీకరించి, పాస్ పుస్తకాలను అందజేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామసభలో రెవెన్యూ అధికారులు రీసర్వేకు సంబంధించిన వివరాలను గ్రామస్థులకు వివరించారు. భూములకు సంబంధించిన రికార్డుల్లో ఏవైనా అభ్యంతరాలు, సమస్యలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టాదారులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట రామిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు, ఆయన మృతి తో దుఃఖ సాగరములో బీకే ఫ్యామిలీ

వేంకట రామరెడ్డి నివాళికి హాజరైనా బీకే ఫ్యామిలీ.....

ఇరవై ఐదు సంవత్సరాల నా కుడిబుజం వెంకట రామి రెడ్డి కన్నీటి పర్యాంతములో యంపీ.బీకే.....





**రొద్దం సెప్టెంబర్ 08(సీమవార్త )** మండలములోని గోనిమేకల పల్లి వెంకట రామిరెడ్డి గుండెపోటుతో మృతి చెందిన ఘటనతో తన పిన్నమ్మ మృతి చెందిన కుడా ఆమె భౌతిక దేయాన్ని కుడా వదిలి తన కుటుంబ సభ్యులతో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థ సారథి హాజరు కావడముతో మండల ప్రజల్లో హాచ్చర్యాన్ని గురి చేసింది. ఈ సందర్భంగా భౌతిక దేహం పై పూలమాలలు వేసి యంపీ. బీకే. పార్థసారతి, మరియు యంపీ. భార్య కమలమ్మ,కొడుకు సాయి కళ్యాణ్,అల్లుడు శశిభూషణ్, నివాళు లు అర్పించారు.ఈ సందర్బంగా వారు అందరూ బావోద్వేగానికి గురి అయ్యారు. అలాగే కుటుంబ సభ్యులును పరామర్శించి అధైర్యం గా ఉండాలి అని ఎల్లవేళలా అండగా ఉంటామని ఓదర్సారు. ఈ కార్యక్రమం లో చిన్నప్పయ్య, యస్. నరసింహులు, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





**మడకశిర సెప్టెంబర్ 8 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని** గుడిబండ మండలం పరిధిలో తిమ్మాలాపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బీహెచ్ రాయుడు కుమార్తె శ్రీలత, నాగేంద్రబాబు వివాహ వేడుక ఘనంగా జరిగింది.వివాహం అనంతరం నూతన వధూవరులను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడు రఘువీరారెడ్డి కలిసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులను అభినందించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతన దంపతుల వైవాహిక ఎజీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని, పరస్పర అవగాహనతో జీవితంలో ముందుకు సాగాలని రఘువీరారెడ్డి ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. వధూవరులను ఆశీర్వదించి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని శు భాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుకకు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, ఏఐసీసీ సభ్యుడు పారసారథిరెడ్డి, బళ్లారి కాంగ్రెస్ నాయకుడు హరిబాబు, గుడిబండ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నాగరాజు, నాయకులు కాంతరాజు, శివన్న, మాజీ డీలర్ హనుమంతరాయప్ప తదితరులు నూతన దంపతులను కలిసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీలత, నాగేంద్రబాబు దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.–

## నూతన పింఛన్ దరఖాస్తులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

ఏ. శ్యామ్ ప్రసాద్.



**ధర్మవరం సెక్టెంబర్ 08,సీమ వార్త ;** ధర్మవరం పట్టణ పరిధిలోని 15వ వార్డు, గాంధీనగర్ సచివాలయాన్ని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో నూతన పింఛన్ దరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి వేరిఫికేషన్, దరఖాస్తుల ప్రస్తుత స్థితి ,ఈ –కేవైసీ ప్రక్రియలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతీ దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని, అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారుడూ విడిపోకుండా పక్కాగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.దరఖాస్తుల వేరిఫికేషన్, ఈ కేవైసీ నమోదులో ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్దేశిత సమయానికే అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలని ఆదేశించారు.సచివాలయ సిబ్బంది కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉంటూ, ప్రక్రియపై సరైన అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,స్థానిక సచివాలయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది,డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం

మానవత్వాన్ని చాటిన మక్కా మసీదు జమాత్



**ఓబులదేవరచెరువు, (సెప్టెంబర్9)సీమ వార్త:** మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మక్కా మసీదు సమీపంలో నివాసముంటున్న ప్రైవేట్ ఉపాధ్యాయుడు వెంకటరాజు భార్య పాలగిరి రమాదేవి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న బీసీ కాలనీలోని మక్కా మసీదు జమాత్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించారు.రమాదేవి కుటుంబ పరిస్థితిని గమనించిన జమాత్ సభ్యులు ఆమె వైద్య ఖర్చులకు అండగా నిలిచేందుకు రూ.9 వేల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన జమాత్ సభ్యులకు రమాదేవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మక్కా మసీదు జమాత్ సభ్యులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మక్కా మసీదు జమాత్ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన వృద్ధురాల పై బూతులతో రెచ్చిపోయిన చీరాల టూటౌన్ సీఐ శశికుమార్ ను సస్పెండ్ చేయాలి

వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ గోవిందునాయక్



**గుంతకల్ సెప్టెంబర్ 08 సీమా వార్త** గుంతకల్ చీరాల మండలం ఆదినారాయణపురంకు చెందిన గిరిజన 70 సంవత్సరాల వృద్ధురాలు మహిళలపై అతి ఘోరంగా మాట్లాడడమే కాకుండా లాటి ఎత్తుకొని కొట్టడానికి కూడా ప్రయత్నం చేయడమైనది జాలమ్మ అనే వృద్ధురాలు ఆమె ఇంటికి పోలీస్ అధికారులు అక్కడున్న సీఐ శశి కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ లో భాగంగా పోలీసులు తనికలు నిర్వహించారు మీ కుమారులు ఎక్కడున్నారు అని అడగగా ఆమె సమాధానం చెప్పడానికి కూడా సమయం ఇవ్వకుండా నోటికొచ్చినట్టు దుర్భాష మాట్లాడడం జరిగింది అలాగే ఇంటిలో సెర్చ్ చేస్తుండగా ఇంటి లోకి వెళ్లి తలుపు డోర్ కు కాళ్లతో తన్నడం జరిగింది ఈ వ్యవహారం అంతా అక్కడ ఉన్న సిసి ఫుటేజ్ ద్వారా సోషల్ మీడియాలో మూడు రోజుల నుంచి వైరల్ అవ్వడం జరుగుతుంది మాది ఫ్రెండ్లీ పోలీస్ అని కాన్సెప్ట్ అని మాట్లాడే వెన్నపోటు కూటమి పార్టీ నాయకులుకు ఇలాంటివి కనపడవా ఈ ప్రభుత్వంలో గిరిజన మహిళలపై దౌర్జన్యాలు దాడులు విపరీతంగా పెరిగిపోయాయి ఎస్సి మహిళా హోం మినిస్టర్ అయి కూడా ఎస్సీ ఎస్టీ మహిళలకు భద్రత లేకుండా పోయింది ఈ సంఘటనపై పై అధికారులు విచారించి సంబంధించిన సీఐ శశి కుమార్ గారికి శాశ్వతంగా ఉద్యోగంలో నుంచి తొలగించి కఠినమైన చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరడమైనది ఇలాంటివి ప్రతి నెలలో ఎక్కడో ఒకచోట ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంది విపరీతమైన దాడులు జరుగుతున్నా కూడా ఈ ప్రభుత్వం వారు కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు ఇలాంటి సంఘటన మరొకసారి జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నాం లేనిపక్షంలో గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుండా సురేంద్రబాబు ఆధ్వర్యంలో గిరిజన విభాగం వైఎస్ఆర్సిపి నాయకులు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తుందని గిరిజన విభాగం వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద నాయక్ డిమాండ్ చేయడం అయినది అలాగే ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్ కొనకొండ్ల అంజి గారు మరియు ఎస్టీ సెల్ వైఎస్ఆర్సిపి నాయకులు ఎరుకల మల్లికార్జున బబ్లు నాగరాజు వీరంజి మరియు కళ్యాణ్ ఈశ్వర్ నాయక్ నందు నాయక్ తదితరులు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి జాతీయ వినియోగదారుల సదస్సుకు ఎమ్మెల్యే అమిలినేనికి, శ్రీ సప్త సాయి ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ కు ఆహ్వానం





**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 8 సీమవార్త:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 16వ జాతీయ వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై విజయవంతం చేయాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, ా=జ ట్రస్ట్ చైర్మన్ అమిలినేని సురేంద్రబాబును, శ్రీ సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ లను అనంతపురం జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య సహాధ్యక్షుడు చల్లా కిషోర్ చౌదరి ఆహ్వానించారు. పుట్టపర్తిలోని సాయి ఆరామం, గణేష్ సర్కిల్ వద్ద జశీఅంబఎవతీ జశీశీతీసఅఅఫ్అశీఅ జశీబఅఎఅశ్రీ (జజజ), న్యూఢిల్లీ, జశీఅటవఎవతీఫ్అశీఅ శీట ాాఅన్త్రతీఖ ్రాతీఖఎవంష్ట్ర జశీఅంబఎవతీ ాతీస్త్రుఅఅయ్అశీఅం (జూ్రాజూ) సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా సంఘాల నాయకులు, సభ్యులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ, సమస్యలు, ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాలు, వినియోగదారుల చట్టాలపై అవగాహన తదితర అంశాలపై సదస్సులో చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు 16వ జాతీయ వినియోగదారుల సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సదస్సు విజయవంతానికి ప్రజలు, వినియోగదారుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ చౌదరి, ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, ఓబుళరాజు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, మహిళా వినియోగదారుల సంఘం అధ్యక్షురాలు సెలినా చౌదరి, కళ్యాణదుర్గం సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, మాజీ జడ్పీటీసీ కొల్లాపూరి పాల్గొన్నారు.

# వెంకట రామరెడ్డి కీ మంత్రి ఘన నివాళులు

వెంకట రామరెడ్డి మరణ వార్త చాలా బాధాకరం.....

వెంకట రామ రెడ్డి అంతిమ యాత్రకు భారీ ఎత్తున పాల్గొన్న బంధువులు, అభిమానులు, కార్యకర్తలు స్నేహితులు...





**రొద్దం సెప్టెంబర్ 08(సీమవార్త)** మండలం లోని గోనిమేకల పల్లి గ్రామానికి చెందిన పోలా వెంకట రెడ్డి, లక్ష్మమ్మ గారి ప్రథమ పుత్రుడు పోలా వెంకట రామరెడ్డి. ఇతను 1960లో జన్మించారు. ఇతను ఇంటర్ వరకు చదువుకొన్నారు. అతనికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు సంతానం. ఇక పొలిటికల్ లోకి పోతే 1994 లో పరిటాల రవీంద్ర ఎన్నికల కు వచ్చినప్పుడు వెంకట రామరెడ్డి టీ డీ పీ కీ చురుకుగా పని చేయడముతో పరిటాలా రవీంద్ర దగ్గర మంచి గుర్తింపు తెచ్చుకొన్నారు. అదేవిధంగా 1994 లో ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఆ తరువాత గోనిమేకల పంచాయితీ లో అభివృద్ధి పనులు చేసి సంక్షేమ పథకాలు ను ప్రజల్లోకి తీసుకెళ్లి మంచి పేరు సంపాధించుకున్నారు. మళ్లీ రెండవసారి కుడా మరోసారి కుడా సర్పంచ్ గ గెలుపొందినట్లు తెలుస్తుంది. అలాగే 2017 నుండి 2019వరకు పెనుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.అదేవిధంగా 2004 నుండి 2014 వరకు మండల కన్వీనర్ గా ఉండి టీ డీ పీ కీ ఎంతో కృషి చేసి పార్టీని బలోపేతం చేశారు.అదేవిధంగా ఇప్పటి వరకు తెలుగు దేశం పార్టీ లో ఉండి పార్టీ కోసం కష్టపడి పెనుకొండ నియోజకవర్గం లోన్ ఒక గొప్ప నాయకునిగా గుర్తింపు తెచ్చుకోన్నాడు. అలాగే పార్టీలకు అతీతంగా స్థానికంగా ఉన్న ప్రతి ఒక్కరు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జవులి శాఖల మంత్రి సవితమ్మ హాజరయ్యారు. బౌతిక దేహానికి తెలుగుదేశం పార్టీ జండాను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం వేంకట రామిరెడ్డి కుటుంబ సభ్యులు ను మంత్రి సవితమ్మ పరామర్శించారు. ఈ విషాద సమయము కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. వెంకట రామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులు కు ఆ భగవంతుడు మనో దేర్యాన్ని ప్రసాధించాలని మంత్రి సవితమ్మ ప్రార్తించారు. ఈ కార్యక్రమం లో మంత్రి భర్త టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రావు, మండల కన్వీనర్ యమ్. నరహరి, చంద్ర మవులి, ఈ. చిన్నప్పయ్య, ఈ. హరీష్., టైలర్ ఆంజనేయులు, దొడగట్ట రామచంద్ర, రొద్దం సింగిల్ విండో అధ్యక్షులు నీరుగంటి వీరాంజినేయులు,టీడీపీ నాయకులు శేషాపురం అరుణ్ రెడ్డి చోలేమర్రి మాజీ సర్పంచ్ మారెప్ప, నల్లూరు నాగరాజు, రొద్దం పంచాయితీ కన్వీనర్ చిరంజీవి, సోమందేపల్లి నీరుగంటి చంద్ర, పెనుకొండ కన్వీనర్ శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలి

పెన్షన్ దరఖాస్తులకు నిర్దిష్ట గడువును ఎత్తివేయాలి

డప్పు, చర్మ కళాకారులు, చేతి వృత్తిదారులకు కూడా పెన్షన్ ఇవ్వాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 08 సీమవార్త :** 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని బత్తలపల్లి మండలం డిప్యూటీ ఎంపీడీవో కృష్ణప్ప కి వినతిపత్రం సమర్పించిన బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్, సాకే కుళ్లాయప్ప, మాల్యవంతం రాంప్రసాద్ మరియు కళాకారులు,చేతివృత్తిదారులు. తదుపరి బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలు, పురుషులందరికీ వెంటనే పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దరఖాస్తులకు కొద్దిరోజుల గడువు విధించడం సరికాదని, నిర్దిష్ట దరఖాస్తు గడువును పూర్తిగా ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని సాకే వినయ్ కుమార్ కోరారు.డప్పు, చర్మ కళాకారులు, కుమ్మరి, చేనేత, కమ్మరి, వడ్రంగి, మేదరి, రజకులు, నాయీ బ్రాహ్మణులు, మత్స్యకారులు, గీత కార్మికులు తదితర సంప్రదాయ వృత్తిదారులను ప్రభుత్వం గుర్తించి పెన్షన్, వృత్తి పరికరాలు, ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. వీరికి స్వీయ ధ్రువీకరణ ఆధారంగా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ తేదీ నుంచి బకాయిలు చెల్లించాలని, వితంతువులు, వృద్ధుల పెండింగ్ పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు."చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. మాటలు కాకుండా చేతల్లో చూపించాలి. పేదలకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుంది" అని సాకే వినయ్ కుమార్ స్పష్టం చేశారు.

## వినాయక విగ్రహాలకు మూడు రోజులే గడువు

రాత్రి పది గంటల అనంతరం లౌడ్ స్పీకర్లకు తావులేదు

భక్తి,శ్రద్ధలతో పండగ చేసుకోండి...శాంతి భద్రతలను కాపాడండి



**ఓబులదేవరచెరువు (ఆగస్టు9)సీమవార్త:** వినాయక చవితి పండుగని పురస్కరించుకొని గణేష్ విగ్రహ ప్రతిష్ట అనంతరం మూడు రోజులు మాత్రమే ఉత్సవ కార్యక్రమాలకు అనుమతి ఉంటుందని సీఐ శ్రీనివాస్, ఎస్సై మల్లికార్జున రెడ్డిలు పేర్కొన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం సాయంత్రం వినాయక పండగ సందర్భంగా నిర్వహించే ఉత్సవ కమిటీలు సభ్యులకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... వినాయక పండగ ఉత్సవ కార్యక్రమాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సభ్యులకు సూచించారు.రాత్రి పది గంటల అనంతరం మైక్ లేదా లౌడ్ స్పీకర్ల ఉపయోగించడానికి అనుమతి లేదన్నారు. అలాగే డీజే ఏర్పాటు చేయడం కూడా పూర్తిగా నిషేధించడమైనది అన్నారు.అలాగే డీజే సౌండ్ సిస్టం కూడా వినియోగించరాదన్నారు.వినాయక ఉత్సవాల సమయంలో ఇతర మతాలు లేదా వర్గాలు లేదా వ్యక్తుల మనోభావాలను కించపరిచే విధంగా పాటలు,నినాదాలు, వ్యాఖ్యలు చేయరాదన్నారు. విగ్రహ ఉత్సవాల సందర్భంగా ఎవరితోనూ గొడవలు, వాగ్వివాదాలు,దాడులు చేయకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో వ్యవహరించేలా ఉండాలన్నారు. మద్యం తాగి వినాయక విగ్రహ ఉత్సవాల్లో పాల్గొనరాదన్నారు. అలాగే వాహనాలు నడపడం కూడా నిషేధమన్నారు.విగ్రహ ఊరేగింపు సమయంలో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచన మేరకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే విగ్రహాల మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు చిన్నపిల్లలు,మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వినాయక చవితి పండుగను భక్తితో సోదర భావంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నేత్రధాన పక్షోత్సవాలు

నేత్రదానం పై అవగాహన బైక్ ర్యాలీ




**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 08 సీమవార్త :** జాతీయ నేత్రధాన పక్షోత్సవాలు సందర్భంగా విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నేత్రదానం పై అవగాహన బైక్ ర్యాలీ ని డాక్టర్ ఎస్.నరసింహులు,ఆప్టలమిక్ అధికారి ఇ.ఉరుకుందప్ప ప్రారంభించారు.డాక్టర్ నరసింహులు మాట్లాడుతు ఈ నేత్రధాన పక్షోత్సవాలు ప్రారంభ రోజే విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో నేత్రధానం చేయించడం ఈ పక్షోత్సవాలు జరుగుతున్న కాలంలో ధర్మవరం నుండి ఐదు మందించే నేత్రదానం చేయించడం, రాష్ట్రం లోనే అత్యధికముగా మన ధర్మవరం ప్రాంతం నుండి నేత్రదానాలు చేయించిన స్వచ్ఛందంగా సంస్థలను అభినందించారు.ఉరుకుందప్ప మాట్లాడుచు ఈ పక్షోత్సవాలు లో ప్రతి సంవత్సరం ర్యాలీ చేస్తూ ప్రజలకు నేత్రదానం పై అవగాహన కల్పిస్తూ కర్నియ సేకరించడం లో విశ్వదీప సేవా సంఘం కృషి అమోఘమైనది ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేత్రధాన అన్ని దానలకంటే గొప్పది నేత్రదానం శాశ్వత దానం దీనిద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చుఅని తెలియజేసినారు రాకబంధు ట్రస్ట్ కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేత్రదానం పై అవగాహనతో ముందుకు వచ్చి అందత్వాన్ని నిర్మూలించాలని తెలియజేసినారు ఈ ర్యాలీ కదిరిగేటు నుండి ప్రారంభమై శివానగర్, తేరుబజార్, అంజుమన్ సర్కిల్, ప్రభుత్వం ఆసుపత్రి, కళజ్యోతి సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, పి ఆర్ టి సర్కిల్, గాంధీనగర్ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహ్న కల్పిస్తూ బైక్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గాజుల సురేష్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కోశాధికారి జుజారు రఘు, మాధవ, ప్రభాకర్ రెడ్డి, శేషు, నాగ, కేశవరెడ్డి సుబ్రమాణ్యం,రెడ్డెప్ప, ఓబులయ్య,అక్కులప్ప, నాగేశం సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వేమా జయప్రతాప్‌కు ఘన సన్మానం......





**నంబులపూలకుంట:సెప్టెంబర్ 8 (సీమవార్త):** ఎన్.పి.కుంట మండలం కమ్మగుట్టపల్లిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వేమా జయప్రతాప్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించడంలో కీలకపాత్ర పోషిస్తున్న జయప్రతాప్‌ను గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఎంఈఓ గోపాల్ నాయక్ అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల ప్రతిభను కూడా గ్రామస్థులు అభినందించారు. ఈ ఏడాది కమ్మగుట్టపల్లి పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు ఏపీఆర్ఎస్ , గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడి కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఇలాంటి మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు వేమా జయప్రతాప్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరింత మంది విద్యార్థులను ఉన్నత విద్యావకాశాల వైపు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొట్టే వెంకటరెడ్డి, మదన్ ప్రతాపరెడ్డి, ఓబుల రెడ్డి, రాఘవ, వేణుగోపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరుతున్న హిజ్రాలు వేధింపులు

రూ"500 లకు తగ్గని వసూళ్లు




**సోమందేపల్లి సెప్టెంబర్ 8 సీమ వార్త** మండల కేంద్రంలో హిజ్రాలు వేధింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దాదాపు పది మంది వరకు గ్రామంలో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.రూ"50 ఇచ్చినా తీసుకోకుండా రూ"500 ఇవ్వాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. దుకాణాలలో రోజుకు రూ"300, రూ"400 మాత్రమే వ్యాపారం జరుగుతున్న పరిస్థితుల్లో హిజ్రాలు వేధింపులు వ్యాపారస్తులకు భారంగా మారుతున్నాయి. దుకాణాల వద్దకు వచ్చి వారి అసహ్య ప్రవర్తన వలన పలువురు సిగ్గుతో తల దించుకునే పరిస్థితి నెలకొంది. సమాజం అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారని వ్యాపారస్తులు పేర్కొన్నారు. కొంతమంది ఇళ్లలోకి సైతం చొరబడి డబ్బులు ఇవ్వాలని బలవంతం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహిళలు, వృద్ధులు, హిజ్రాలు ప్రవర్తనతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. హిజ్రాల పేరుతో ప్రజలను భయపెట్టి వేధించే వారిపై నిఘా పెట్టాలని పోలీసులు సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు, వ్యాపారస్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## కొత్త పింఛన్ల దరఖాస్తుకు....క్యూ కడుతున్న జనం




**ఓబులదేవలచెరువు (ఆగస్టు9)సీమవార్త సాయంత్రం:**ప్రభుత్వం ప్రకటించిన కొత్త పింఛన్లను దరఖాస్తు చేసుకునేందుకు జనం మీసేవ కేంద్రాలు, సచివాలయాల వద్ద క్యూ కడుతున్నారు. కొత్త పింఛన్లు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 7 నుండి 16 వరకు గడువు ఇచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో అర్హులైన వారు పెన్షన్ల ను దరఖాస్తు చేసుకునేందుకు ఆయా మీసేవ కేంద్రాలు,గ్రామ సచివాలయాల వద్దకు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. అయితే దరఖాస్తులు సమర్పించే సమయంలో మీసేవ కేంద్రాలు సచివాలయాల్లో సర్వర్ డౌన్ రావడంతో వారు గంటలు గంటలు వేచి ఉండాల్సి వస్తోంది.ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు.ఏది ఏమైనప్పటికీ దరఖాస్తు చేసుకునేందుకు కేవలం పది రోజులు మాత్రమే గడువు ఉండడంతో అర్హులైన వారు దరఖాస్తుకు ఆత్రుతగా వెళ్లాల్సి వస్తోంది.

## గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సమరానికి ఘన సన్మానం





**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 08 సీమవార్త :** విజయవాడ లో ప్రముఖ సామాజిక సేవకులు,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ సమరాన్ని గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గొడుగు నాగరాజు, ట్రస్టు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టనున్న వివిధ సేవా కార్యక్రమాలపై డాక్టర్ సమరంతో సుదీర్ఘంగా చర్చించారు.గొడుగు చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను డాక్టర్ సమరం అభినందించారు. రాబోయే రోజుల్లో ట్రస్ట్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తనవంతు సంపూర్ణ సహకారం,తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.సమాజ సేవలో ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొడుగు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొడుగు నాగరాజు,ట్రస్ట్ సలహాదారు,రిటైర్డ్ డీఎస్పీ రమాకాంత్,వెంగముని,వేలూరు జిల్లా రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ గాంధీ,యూత్ కార్యదర్శి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలి

పెన్షన్ దరఖాస్తులకు నిర్దిష్ట గడువును ఎత్తివేయాలి

డప్పు, చర్మ కళాకారులు, చేతి వృత్తిదారులకు కూడా పెన్షన్ ఇవ్వాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 08 సీమవార్త :** 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని బత్తలపల్లి మండలం డిప్యూటీ ఎంపీడీవో కృష్ణప్ప కి వినతిపత్రం సమర్పించిన బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్, సాకే కుళ్లాయప్ప, మాల్యవంతం రాంప్రసాద్ మరియు కళాకారులు,చేతివృత్తిదారులు. తదుపరి బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలు, పురుషులందరికీ వెంటనే పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దరఖాస్తులకు కొద్దిరోజుల గడువు విధించడం సరికాదని, నిర్దిష్ట దరఖాస్తు గడువును పూర్తిగా ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని సాకే వినయ్ కుమార్ కోరారు.డప్పు, చర్మ కళాకారులు, కుమ్మరి, చేనేత, కమ్మరి, వడ్రంగి, మేదరి, రజకులు, నాయీ బ్రాహ్మణులు, మత్స్యకారులు, గీత కార్మికులు తదితర సంప్రదాయ వృత్తిదారులను ప్రభుత్వం గుర్తించి పెన్షన్, వృత్తి పరికరాలు, ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. వీరికి స్వీయ ధ్రువీకరణ ఆధారంగా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ తేదీ నుంచి బకాయిలు చెల్లించాలని, వితంతువులు, వృద్ధుల పెండింగ్ పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు."చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. మాటలు కాకుండా చేతల్లో చూపించాలి. పేదలకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుంది" అని సాకే వినయ్ కుమార్ స్పష్టం చేశారు.

బుధవారం 9 సెప్టెంబర్ 2026
సీమ వార్త తెలుగు దినపత్రిక

## రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ బి. వి. రావు యాడికిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**యాడికి సెప్టెంబర్ 08 ( సీమ వార్త )** సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించడం జరిగినది యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గానజ) ఆశ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి చర్చించడం జరిగినది అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (గాదీనూ) కార్యక్రమం ద్వారా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (జుఎ=) అమలు పైలట్ ప్రాజెక్టు గురించి డాక్టర్లు పరమేశ్వర్ సాయి సుమంత్ రెడ్డిని అడిగి కార్యక్రమం అమలును సమీక్షించడం జరిగినది ఈ సందర్భంగా రోగుల నమోదు వారి వైద్య చరిత్రను నమోదు చేసి దీర్ఘకాలిక సమస్యలను ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డుల ను పరిశీలించడం జరిగినది సందర్శన సందర్భంగా పైలట్ ప్రాజెక్టు పురోగతిని అలాగే ప్రాథమిక స్థాయిలో డిజిటల్ ఆరోగ్య సేవల అమలును మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు అలాగే ల్యాబ్లో రికార్డు లను పరిశీలించడము మందులు రికార్డ్ లను పరిశీలించడం జరిగినది ఈ ప్రోగ్రాం నందు బి. వి. రావు అడిషనల్ డైరెక్టర్ ఎబిడిఎం ఉమాశంకర్ సీనియర్ డైరెక్టర్ స్వస్తి సుధీర్ స్టేట్ లీడర్ పాత్ మహేష్ కుమార్ పీఎంవో స్టేట్ లీడర్ శివ కిషోర్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ స్వస్తి, డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి శ్యామ్ ఏకాకేర్ మేనేజర్ బెంగుళూరు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబంది పాల్గొనటం జరిగినది

## పులకుర్తిలో గుడి విషయంలో ఇరువర్గాల ఘర్షణ

...పులకుర్తిలో గుడి కలశం విషయంలో ఇరువర్గాల ఘర్షణ

-- నలుగురికి గాయాలు, పోలీసు పికెట్ ఏర్పాటు



**డి.హీరేహల్, సెప్టెంబర్ 7 సీమవార్త :** మండలంలోని పులకుర్తి గ్రామంలో మడివాల మాచిదేవ గుడి విషయంలో రజకులు, కురుబ కులస్తుల మధ్య ఉన్న వివాదం ఘర్షణకు దారితీసింది. గత కొంతకాలంగా ఇరువర్గాల మధ్య సివిల్ వివాదం కొనసాగుతూ, ఈ అంశంపై రాయదుర్గం కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సోమవారం రజకులు గుడిపై కలశం ఏర్పాటు చేయగా, కోర్టులో వివాదం కొనసాగుతున్న సమయంలో కలశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నిస్తూ కురుబ కులస్తులు దానిని తొలగించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో రజకులకు చెందిన ఇద్దరు, కురుబ కులస్తులకు చెందిన ఇద్దరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న సీఐ, సర్కిల్ ఎస్సైలు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. గాయపడిన వారిని రాయదుర్గం, బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఘటనపై ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక పోలీసు బృందంతో పికెట్ ఏర్పాటు చేశారు.

## వివాహ వేడుకకు హాజరైన: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,



**నల్లమాడ:సెప్టెంబర్08 (సీమ వార్త):** అన్నమయ్య జిల్లా,మొలకల చెరువు లోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన మండల పరిధిలోని వంకరకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ కుమార్తె అమ్మాజీ,సలీముల్లా ల వివాహ వేడుకలో పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారి వివాహక జీవితం సంతోషంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కుళ్లాయప్ప,పొరకల రామాంజనేయులు, నరసింహమూర్తి,ఇతర మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పులమతి స్వర్ణ సచివాలయానికి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం అందజేత



**లేపాక్షి సెప్టెంబర్ 8 సీమ వార్త :** లేపాక్షి మండలంలోని పులమతి స్వర్ణ గ్రామ సచివాలయా నికి మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని బిజెపి మండల అధ్యక్షులు ఎం నరసింహమూర్తి అందజేశారు. దేశ అభివృద్ధి కోసం గత 12 సంవత్సరాలగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలియజేశారు. దేశంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అలాంటి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం ప్రతి కార్యాలయం లోనూ ఉండాలన్న ఆకాంక్షతో ప్రధాన మంత్రి చిత్రపటాన్ని స్వర్ణ గ్రామ సచివాలయానికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఆనందప్ప, శేఖర్, కార్యదర్శి శ్రీరామ్, యువ మోర్చా అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఉష, సచివాలయ ఉద్యో గులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు



**పులివెందుల సెప్టెంబర్ 8 ( సీమ వార్త)**వేముల మండలం వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి 66 వ జన్మదినం సందర్భంగా వేముల మండలం స్థానిక వేముల వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సీనియర్ నాయకులు వంగాల సూర్యనారాయణ రెడ్డి,యాదవ నాయకులు ఆర్.శ్రీనివాసులు, వైఎస్ఆర్సీపీ కడపజిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి ముందస్తు పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ముందుగా దుస్యలువతో సత్కరించి అనంతరం కేకు ను మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి చేతుల మీదుగా కట్ చేయించారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,పేర్ల రామ సుబ్బారెడ్డి,ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగ భూషణ్ రెడ్డి,శ్రీనివాసులు,యువ నాయకులు పిబివి భాస్కర్ రెడ్డి, సోహైల్ ,మాజీ సర్పంచ్ నాగప్ప, జర్మియా, నాగ భూషణం,పుంజు, ప్రసాద్ ఉన్నారు.

## కొత్త పింఛన్ల దరఖాస్తు కోసం బారులు తీరుతున్న జనం



**నల్లమాడ:సెప్టెంబర్08 (సీమ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పథకం కింద కొత్త పింఛన్లు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించడంతో మంగళవారం కొత్త పింఛన్లు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన వారు మండలంలోని అన్ని గ్రామ, వార్డ్, సచివాలయాల్లో,మీసేవా కేంద్రాల వద్దకు చేరుకొని భారీగా బారులు తీరుతున్నారు. అయితే ప్రభుత్వం సెప్టెంబర్ 7 నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఈ దరఖాస్తులను స్వీకరిస్తోంది. అంతేకాక దరఖాస్తులు ఆన్లైన్ చేసే సమయంలో సర్వరు పనిచేయకపోవడంతో మహిళలు,వృద్ధులు, వికలాంగులు,తీవ్ర ఇబ్బందులు పడుతూ, సచివాలయాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన వస్తోంది. అయితే ఏదేమైనా కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఇంకా కేవలం పది రోజులు మాత్రమే గడువు ఉండడంతో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోనేందుకు సచివాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జొన్న సాగుపై అవగాహన కార్యక్రమం.......






**నంబులపూలకుంట :సెప్టెంబర్ 8 (సీమవార్త):** మండలంలోని వెలిచెలమల, ధనియానిచెరువు గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వడ్రవాండ్లపల్లి గ్రామంలో ఎన్ఎఫ్ఎస్ఎం--న్యూట్రి సీరియల్ క్లస్టర్ డెమాన్స్ట్రేషన్లో భాగంగా సి ఎస్ వి -41 రకం జొన్న సాగు చేసిన రైతులు ఎన్. చంద్రమోహన్ రెడ్డి, బి. సిద్ధారెడ్డి, చెన్నయ్య తదితర రైతుల పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులకు జొన్న పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, కలుపు నివారణ, పురుగుల నివారణ, విత్తన శుద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సి ఎస్ వి -41 రకం జొన్న పంట 105 నుంచి 115 రోజుల్లో కోతకు వస్తుందని, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు సగటున 12 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చని తెలిపారు. జొన్న సాగులో యాజమాన్య పద్ధతులు రైతులు జూలై నెలలో వరుస పద్ధతిలో 40ఐ20 సెంటీమీటర్ల దూరంలో విత్తుకుంటే ఎకరాకు 4 నుంచి 5 కిలోల విత్తనం సరిపోతుందని తెలిపారు. వెదజల్లే పద్ధతిలో విత్తుకుంటే ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనం అవసరమవుతుందని వివరించారు. విత్తే ముందు తప్పనిసరిగా శిలీంద్ర నాశినితో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కలుపు నివారణకు విత్తే ముందు అట్రాజిన్ కలుపు మందును 500 గ్రాముల మోతాదులో 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. యూరియాను రెండు విడతలుగా, ఒకసారి విత్తే ముందు, మరోసారి విత్తిన 30 రోజుల తర్వాత పొలంలో వేయాలని తెలిపారు. శాఖీయ దశలో కాండం తొలిచే ఈగ కనిపించినట్లయితే డైమిథోయేట్ 250 మిల్లీలీటర్లు ఎకరాకు, కాండం తొలిచే పురుగు ఆశించినట్లయితే కార్బరిల్ 50 డబ్ల్యూ పి 500 గ్రాములు ఎకరాకు చొప్పున పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. సి ఎస్ వి -41 రకం జొన్న అన్ని రకాల ఆకు తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందని వ్యవసాయ అధికారి వివరించారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది కె. రాధ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల సీ.ఐ శశి కుమార్ ను విధుల నుంచి వెంటనే తొలగించాలి

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్టిసెల్ నాయకులు దేవరకొండ రమేష్



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 08 సీమవార్త :** ధర్మవరం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కేతిరెడ్డి ఆదేశాలమేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్టిసెల్-రాష్ట్ర సంయుక్త కార్యదర్శి-దేవరకొండ రమేష్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ చీరాల పట్టణంలో కార్ట్ న్ సెర్చ్ పేరుతొ టుటౌన్ సీ.ఐ శశికుమార్ గిరిజన వృద్ధ మహిళ (70 సంవత్సరాలు) ఇంటి వద్దకువెళ్లి నానా దుర్భషలాడుతూ, అతని తల్లి వయసున్న వృద్దురాలితో మాట్లాడాల్సిన మాటలేకాదు అనితెలిపారు. సీ.ఐ పైన యస్సి-యస్టి కేసునమోదు చేసి, ఉద్యోగం నుంచి సస్పెండ్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలన(కూటమి ప్రభుత్వం)అధికారంలోకివచ్చి నప్పటి నుంచి మహిళల పై దాడులు-హత్యాచారాలు-హత్యలు ఎక్కువైపోయా యని,రాష్ట్ర హోంశాఖామంత్రి,దళిత కులానికి చెందిన అనిత అవినీతి- అక్రమాలు-దనార్జనే ధ్యేయంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు , సాటి మహిళలకు రక్షణ కల్పించలేని మంత్రి వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భవిష్యత్తులో"వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ" ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధ్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దేవరకొండ రమేష్,యం.చౌడప్ప,కునుతూరు గోపాల్,గుజ్జల బొమ్మన్న, సాకే. వెంకటేష్, యన్.గోపాల్ నాయక్,పి. కుళ్లాయప్ప, వెంకటరమణస్వామి, పి.శ్రీనివాసులు,మల్లెల .పెద్దన్న,గుజ్జల.రామకృష్ణ,నామాల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు రజకుల బోనాలు

వర్షాలు సమృద్ధిగా కురవాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు



**ముదిగుబ్బ సెప్టెంబర్ 8 సీమ వార్త** ముదిగుబ్బ: గ్రామంలోని రజకులు అనాదిగా వస్తున్న ఆచారాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. పూర్వకాలం నుంచి పుబ్బ కార్తిలో గంగమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయంలో భాగంగా మంగళవారం రజకులు కుటుంబ సమేతంగా గంగమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గంగమ్మను పూజలు చేశారు. ఈ సందర్భంగా రజకులు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవకపోవడంతో తమ కులవృత్తి కూడా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మడకశిర సెప్టెంబర్ 8 సీమ వార్త** వైకాపా రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి అన్న కొడుకు అశోక్ కుమార్ రెడ్డి ద్విచక్ర వాహనం ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం. ఈ దుర్వార్త నన్ను ఎంతగానో దిగ్భ్రాంతికి గురిచేసింది. నాగభూషణ్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అశోక్ కుమార్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో దేవుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను వైకాపా నాయకులు తెలిపారు.

## నియోజకవర్గ సాక్షి టీవీ రిపోర్టర్ తల్లి మృతి పట్ల రఘువీరా రెడ్డి సంతాపం



**మడకశిర సెప్టెంబర్ 8 సీమ వార్త** మండల పరిధిలోని గుడ్డంపల్లి గ్రామానికి చెందిన నియోజకవర్గ సాక్షి టీవీ ఛానల్ రిపోర్టర్ హరిప్రసాద్ తల్లి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రఘువీరా రెడ్డి వారి స్వగ్రామమైన గుడ్డంపల్లికి వెళ్లి శాంతమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వైకాపా నాయకుని మృతి పట్ల నాయకుల సంతాపం



**సెప్టెంబర్ 8 సీమ వార్త** వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి కుమారుడు అశోక్ కుమార్ రెడ్డి బైక్ యాక్సిడెంట్ లో శివైక్యం పొందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఘన నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియచేసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి. వారితో పాటు రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సురంగాల నాగరాజు, బాలకృష్ణారెడ్డి, పట్టణ కార్యదర్శి అక్కంపల్లి నాగభూషణ్ రెడ్డి, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరి, బి ఎల్ ఏ లు నంజి రెడ్డి, శ్రీనివాస రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై నివాళులర్పించారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## గవి సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న జడ్జి రమ్య

... గవి సిద్దేశ్వర స్వామిని దర్శించుకుంటున్న రాయదుర్గం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రమ్య





**డి.హిరేహాల్, సెప్టెంబర్ 8, సీమవార్త:** శ్రావణ మాసం చివరి మంగళవారం సందర్భంగా రాయదుర్గం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రమ్య గారు డి.హిరేహాల్ మండలంలోని హెచ్.సిద్ధాపురం గ్రామంలో వెలసిన గవి సిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి న్యాయమూర్తి రమ్య గారికి తీర్థప్రసాదాలు అందజేశారు. జడ్జి రమ్య ఆలయాన్ని సందర్శించినట్లు డి.హిరేహాల్ ఎస్ఐ గురిప్రసాద్ రెడ్డి తెలిపారు

## ఒకే డ్రైవ్ లో 64 మందికి ఉద్యోగాలు

- సివిఆర్ టీ విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు

ఉద్యోగాల కల సాకారం చేసుకున్న సివిఆర్ టీ విద్యార్థులు

కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల కృతజ్ఞతలు



**తాడిపత్రి, సెప్టెంబర్ 8 సీమ వార్త** : తాడిపత్రిలోని సీవీఆర్ టీ ఇంజనీరింగ్ కళాశాల మరో ఘనతను సొంతం చేసుకుంది. కళాశాలలో సోమవారం ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ క్వాక్ స్పైడర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఏకంగా 64 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.కళాశాలలోని సీఎస్ఈ, ఈసీఈ, తదితర విభాగాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. క్వాక్ స్పైడర్స్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించి 64 మందిని ఫైనల్ గా సెలెక్ట్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సీవీ భాస్కర రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు ఇంజనీరింగ్ తో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం వల్లే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్లేస్‌మెంట్సే ప్రధానమని, అందుకే కళాశాలలో ప్రత్యేకంగా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మరియు అధ్యాపక బృందం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమాల ప్రక్షాళనకే భూ సర్వే.

..... వడిగే పల్లి రెవిన్యూ పొలంలో 800 రీ సర్వే బుక్కులు పంపిణీ.

... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, తాసిల్దార్ మధు నాయక చేతుల మీదుగా రైతులకు పంపిణీ.



**గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి అభిప్రాయపడ్డారు. మండలంలోని వడిగేపల్లి రెవెన్యూ పొలం నందు పూర్తి అయింది. 800 పట్టాదారు పుస్తకాలు మంజూరు కాగా నేడు గోరంట్ల మండల తహసీల్దార్ మధు నాయక్ మరియు గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ బాలక్రిష్ణ చౌదరి ,రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్,జిల్లా కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు పట్టాదారు పాసుబుక్ లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, గోరంట్ల టౌన్ 6మ్యాన్ కమిటీ సభ్యులు నిమ్మల శ్రీధర్, పంచాయితీ అధ్యక్షులు ఆదినారాయణ, మాజీ సర్పంచ్ నరసింహామూర్తి, హరీష్ రెడ్డి,స్టోర్ డీలర్ చంద్రశేఖర్,అంజి,నరసింహామూర్తి,యూనిట్ ఇంచార్జ్,సింగిల్ విండో డైరెక్టర్ సాలెప్ప, స్టోర్ డీలర్ రవి, మాజీ ఎంపీటీసీ చంద్ర నాయక్, వెంకటేష్, రామాంజినేయులు, వెంకటరెడ్డి,బూత్ ఇంచార్జ్ వెంకటేష్ రెడ్డి,రాము, చంద్ర,రామాంజనేయులు,రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు కూటమి నాయకులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బొందలదిన్నె వద్ద రోడ్డు ప్రమాదం

- ట్రాక్టర్ ను ఢీకొట్టిన లారీ

**తాడిపత్రి రూరల్, సెప్టెంబర్ 08 సీమ వార్త:** తాడిపత్రి-కడప రహదారిపై బొందలదిన్నె గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన లారీ ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బొందలదిన్నె గ్రామానికి చెందిన మోరం వెంకట వేణుగోపాల్ రెడ్డి (23) ట్రాక్టర్ నడుపుతుండగా, కడప నుంచి తాడిపత్రి వైపు వస్తున్న టీయన్ 32 ఏకే 0957 నంబర్ గల లారీ డ్రైవర్ ఆర్. రంగన్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఢీకొట్టాడు. గాయపడిన వేణుగోపాల్ రెడ్డిని స్థానికులు తాడిపత్రి ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాడిపత్రి రూరల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## పేరుకే బెస్ట్... ఫుడ్డు వరెస్ట్.

....బెస్ట్ యూనివర్సిటీలో.... విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.

....పురుగులు పడిన భోజనం అందిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి


.... పిడిఎస్ యు మరియు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల డిమాండ్.



**గోరంట్ల సెప్టెంబర్ 8 సీమ వార్త** బెస్ట్ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇమాన్యుల్ ని కలిసి విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ.. యూనివర్సిటీ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యత లేని, పురుగులు పడిన భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడే విధంగా హాస్టల్ మెస్ నిర్వహణ కొనసాగడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రస్తుత మెస్ కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఫీజుల బకాయిలు లేదా ఇతర ఆర్థిక కారణాలతో ఏ విద్యార్థినీ పరీక్షలకు దూరం చేయకుండా, ప్రతి విద్యార్థికి యూనివర్సిటీలో అన్ని రకాల పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షల విషయంలో ఎలాంటి ఆంక్షలు విధించకూడదని స్పష్టం చేశారు. యూనివర్సిటీ విద్యార్థులకు రక్షణ కల్పించే విధంగా యూనివర్సిటీ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు విద్యార్థులు, సిబ్బంది, ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం సరైన రక్షణ గోడ లేకపోవడం వల్ల భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థుల సమస్యలను యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే సంబంధిత సమస్యలపై చర్యలు తీసుకుని పరిష్కరించాలని పిడిఎస్ యు , ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే విద్యార్థులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు గాలి బద్రీనాథ్ హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ.

.... పెళ్లిరోజు కానుకగా... మైనార్టీ దంపతులు అందజేత.




**గోరంట్ల సెప్టెంబర్ 8 సీమ వార్త** మండలంలోని గుమ్మయ్యగారిపల్లి సమీపంలోని శ్రీ మారెమ్మ దేవి ఆలయ సన్నిధిలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతపురానికి చెందిన బాబయ్య, షాహింతాజ్ దంపతుల 30వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అవసరమైన వృద్ధులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలు, వృద్ధులకు కంటి చూపు సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని బాబయ్య దంపతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, పుటక శంకర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, వృద్ధులు, భక్తులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంతో జరుపుకుంటూ వృద్ధులకు ఉచితంగా కంటి అద్దాలు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలను నిర్వాహకులు అభినందించారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

**గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ వరకు పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్ర చర్చ**

**ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం**

**విజయవాడ** విజయవాడ డివి మేనర్ హోటల్ వేదికగా టీడీపీ జిల్లా పార్టీ ఎన్నికల సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పార్లమెంటరీ పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ మక్కెన మల్లికార్జునరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ బుద్దా వెంకన్నతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశంలో పాల్గొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలు, కూటమి అభ్యర్థుల విజయానికి అవసరమైన

## చీరాల సి ఐ ను వెంటనే సస్పెండ్ చేయాలి.

.... డిమాండ్ చేసిన రాష్ట్ర గిరిజన నేత, గోరంట జడ్పిటిసి పాలే జయరాం నాయక్.



**గోరంట్ల సెప్టెంబర్ 8 సీమ వార్త** చీరాల ఆదినారాయణపురం కు చెందిన గిరిజన 70 సంవత్సరాల వృద్ధురాలు మహిళలపై అతి ఘోరంగా మాట్లాడడమే కాకుండా. లాఠీ ఎత్తుకొని కొట్టడానికి కూడా ప్రయత్నం చేయడమైనది. జాలమ్మ అనే వృద్ధురాలు పై జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ చీరాల సి ఐ నీ వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర గిరిజన నేత, గోరంట్ల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో రెండున్నర సంవత్సరం నుండి, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, జరుగుతూనే ఉన్నాయని , ఈ విధంగా నోటికి వచ్చినట్లు మాట్లాడడం, పద్ధతి కాదు అని గిరిజన సంఘం నాయకులు, హెచ్చరించడం జరిగింది. సి ఐ సస్పెండ్ చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని పాలే జయరాం నాయక్ హెచ్చరించారు.

## తండాల పనులు పై తక్షణ చర్యలు ఉండాలి...!!





**కదిరి, సెప్టెంబర్,08: సీమ వార్త.** గిరిజన గ్రామాలు, తండాల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్థానిక కమిషన్ సభ్యులు, అధికారులతో కలిసి నల్లచెరువు, కదిరి,ముదిగుబ్బ మండల పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రత్యక్ష గ్రీవెన్స్, సమీక్షా సమావేశాలు నిర్వహించారు. నల్లచెరువు మండలం బాలేపల్లి తండాలోని ఆర్డీటీ పాఠశాల ప్రాంగణంలో గిరిజనుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం స్థానిక బాలికల గురుకుల పాఠశాలను కమిషన్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. నిరంతరం ఎదురవుతున్న తాగునీటి ఎద్దడిపై స్థానికులు మొరపెట్టుకోగా, సమస్యను తక్షణమే పరిష్కరించి నీటి వసతి పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కదిరి ఆర్ అండ్ బి అతిథి గృహంలో వివిధ గిరిజన హక్కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ప్రత్యేక భేటీ నిర్వహించారు. గిరిజన విద్యాసంస్థల నిర్వహణ,మౌలిక వసతుల లేమిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముదిగుబ్బ మండలం గరుగు తండాలో గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించారు. జాతీయ రహదారి నిర్మాణ విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోయిన పలువురు గిరిజనులకు తగిన పరిహారం అందలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ, పరిహారం చెల్లింపుల ప్రక్రియ వేగవంతం చేసేలా కలెక్టరేట్ అధికారులతో మాట్లాడతానని, తాగునీరు, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతపై పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ముదిగుబ్బ ఎంపిడిఓ కార్యాలయంలో 'ఎస్టీ గ్రీవెన్స్ డే' నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం చేపట్టారు. గిరిజన సంక్షేమ పథకాలు, భూ సమస్యలు, పరిహారం చెల్లింపుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఆఫీసర్ మోహన్ రామ్,కదిరి ఆర్డీఓ కలావతి,ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,కదిరి తహసీల్దార్ రెడ్డి శేఖర్,ముదిగుబ్బ తహసిల్దార్, ముదిగుబ్బ ఎంపిడిఓ హాజీవలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కూల వార్తలకు తక్షణ స్పందన..!!

-మొదటిపేజీ తరువాయి

చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈఓ, డీడీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఎస్‌పీడీసీఎల్, మెప్మా, డీఆర్‌డీఏ, గృహ నిర్మాణ శాఖ అధికారులు, డీఈఓ, ఎంఈఓలు, ఐసీడీఎస్ సిబ్బంది, కేజీబీవీ/ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ కోఆర్డినేటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షం పట్ల కక్షపూరితంగా,ద్వేషపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలకులు

**ఎంపీ వద్దిరాజు** కాంగ్రెస్ పాలకులు ప్రధాన ప్రతిపక్షం పట్ల కక్షపూరితంగా,ద్వేషపూరితంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నిశితంగా విమర్శించారు.ప్రతి చిన్న విషయంలో సర్కార్ అతిగా స్పందిస్తూ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తూ అరెస్టులు చేసి వేధింపులకు పాల్పడుతున్నదన్నారు.ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలు అరెస్టు అయిన విషయం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర నారాయణ గూడ పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించి తన సంఘీభావం తెలిపారు.ఎమ్మెల్సీలను కింగ్ కోఠి ఆస్పత్రి,లక్డీకాపూల్ లోని మేజిస్ట్రేట్ నివాసం వద్దకు,అటునుంచి నాంపల్లి న్యాయస్థానానికి తీసుకెళ్లిన సందర్భాల్లో ఎంపీ రవిచంద్ర వారితో పాటు ఉన్నారు.ఈ సందర్భాల్లో ఎంపీ వద్దిరాజును మీడియా ప్రతినిధులు చుట్టుముట్టగా మాట్లాడుతూ ప్రభుత్వ దమననీతిని ఎండగట్టారు.ప్రజలకిచ్చిన 420 హామీలు,6 గ్యారంటీలు,13 డిక్లరేషన్ల అమలును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకుండా "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ సమావేశాలలో బీఆర్ఎస్ లేవనెత్తే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకునేందుకే రేవంత్ రెడ్డి ఒక పథకం ప్రకారం దుందుడుకుగా వ్యవహరిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ పాలన కాదని,పోలీస్ రాజ్యం అని,వారిని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు.కౌన్సిల్ చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ అనుమతి తీసుకోకుండానే తెల్లవారుజామునే ఎమ్మెల్సీల ఇళ్లపైకి పోలీసులు వెళ్లి, దొంగలు, దోపిడీదారుల వెంటబడి అరెస్టు చేయడం అక్రమం,అన్యాయం, దుర్మార్గం అన్నారు.సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డిల పట్ల అనుచితంగా ప్రవర్తించిన మగ పోలీసులపై కూడా కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావుల ఇళ్ల వద్ద పోలీసులు మోహరించి ఉండడం తీవ్ర అభ్యంతరకరం అని ఎంపీ అన్నారు.ప్రధాన ప్రతిపక్షం పట్ల పాలకులు అవలంభిస్తున్న తీరును ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని, ఇకనుంచి ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం

# యువతకు తొలిమెట్టు ఉద్యోగం..!!





**ధర్మవరం, సెప్టెంబర్ 08, సీమ వార్త :**

ధర్మవరం పట్టణంలోని సిఎన్బీ ఫంక్షన్ హాల్‌లో సంస్కృతి సేవా సమితి సహకారంతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత భారీగా తరలివచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 135 ప్రతిష్టాత్మక కంపెనీలు పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురాగా, నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చిన 4,100 మంది యువతలో 1,146 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో యువతకు విద్య, నైపుణ్యం, ఉద్యోగ అవకాశాలను అందించాలన్న సంకల్పంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం యువత చదువుకోవడానికి అవసరమైన విద్యా సంస్థలు, ఆయుర్వేద మెడికల్ కాలేజీ, ఇతర విద్యా అవకాశాలతో పాటు చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలు జాబ్ మేళాలో పాల్గొనడం ధర్మవరం యువతకు లభించిన గొప్ప అవకాశమని మంత్రి తెలిపారు. ఐటీ, ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్, ఫార్మా, ఆటోమొబైల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బ్యాంకింగ్, ఫైనాన్స్ తదితర రంగాలకు చెందిన సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా యువత హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లకుండా తమ సొంత ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలను పొందేలా చేయడమే లక్ష్యమని చెప్పారు.

"ఉద్యోగం అంటే కేవలం జీతం కాదు.. అది మన భవిష్యత్తుకు తొలి మెట్టు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

దేశ భవిష్యత్తును నిర్మించేది యువతేనని మంత్రి అన్నారు. భారతదేశ యువ జనాభా బలాన్ని సరైన దిశలో వినియోగిస్తే ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా భారత్ ఎదగగలదని తెలిపారు. "మీ మీద మీరు నమ్మకం పెట్టుకోండి.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి.. వ్యసనాలకు దూరంగా ఉండండి.. ఏ పరిస్థితుల్లోనూ నిరాశకు లోనుకాకండి" అని యువతకు సందేశమిచ్చారు. కష్టపడే వయసు ఇదేనని, ఈరోజు పడే కష్టం రేపటి జీవితానికి బలమైన పునాది అవుతుందని చెప్పారు.



మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ,

ఒక నియోజకవర్గంలో రెండేళ్ల వ్యవధిలో రెండోసారి ఇంత భారీ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. సత్యకుమార్ యాదవ్‌తో తనకు సుమారు 35 సంవత్సరాల అనుబంధం ఉందని, ఆయన నిరంతరం కష్టపడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాపై కంపెనీలు చూపిన ఆసక్తి కారణంగా దాదాపు 200 కంపెనీల వరకు రావడానికి సిద్ధమైనప్పటికీ, అందరికీ అవకాశం కల్పించే విధంగా దశలవారీగా మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించవచ్చని తెలిపారు. టీసీఎస్, యాక్సెంచర్, క్యాప్‌జెమినీ వంటి పెద్ద సంస్థలు ధర్మవరానికి వచ్చి యువతను నేరుగా ఎంపిక చేయడం ఒక అద్భుతమైన అవకాశమని అన్నారు. సత్యసాయి జిల్లా రాబోయే పదేళ్లలో దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక జిల్లాల్లో ఒకటిగా ఎదగబోతోందని జి. సతీష్ రెడ్డి తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, రక్షణ రంగ పరిశ్రమలు, ఏరోస్పేస్ ప్రాజెక్టులు, ఇతర భారీ పెట్టుబడులు జిల్లాకు రావడం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడబోతున్నాయని చెప్పారు. ప్రపంచ స్థాయి రక్షణ రంగ తయారీ సామర్థ్యాన్ని పెంచే దిశగా పుట్టపర్తి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి సత్యసాయి జిల్లాకు గొప్ప అవకాశం అని వివరించారు. ఇన్ని పరిశ్రమలు వస్తున్న సమయంలో స్థానిక యువత నైపుణ్యాలను పెంచుకుని ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ,

సత్యసాయి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతం నుంచి పారిశ్రామిక, ఉపాధి కేంద్రంగా రూపాంతరం చెందుతోందన్నారు. కియా పరిశ్రమ రాకతో ఆటోమొబైల్ రంగంలో అనుబంధ పరిశ్రమలు ఏర్పడి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్ తదితర రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో జిల్లాలో యువతకు మరింత విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. యువతకు విద్యార్హతతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగం వచ్చిన వెంటనే కొన్ని రోజుల్లోనే వదిలిపెట్టకుండా కనీసం ఆరు నుంచి ఏడు నెలలు పనిచేసి అనుభవం సంపాదించాలని, ఆ అనుభవాన్ని ఆధారంగా చేసుకుని కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా చదువును కొనసాగిస్తూ డిగ్రీ తర్వాత ఎంబీఏ, ఎంసీఏ, ఇతర కంప్యూటర్ కోర్సులు వంటి అదనపు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

జాబ్ మేళాలో జరుగుతున్న ఇంటర్వ్యూలను మంత్రి సత్యకుమార్ యాదవ్, జి. సతీష్ రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వయంగా పరిశీలించి, వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతకు మంత్రి సత్యకుమార్ యాదవ్, జి. సతీష్ రెడ్డి నియామక పత్రాలు అందజేసి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవాసమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జేడీఎం సీడ్ యాప్ గీతా రాణి, డిస్ట్రిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరికృష్ణ, ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, ధర్మవరం ఎమ్మార్వో దేవరాజ్, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాండు, బిజెపి నాయకులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

## కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

**ముగ్గురు పెడ్లర్లు అరెస్టు**

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్విస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

## అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామీలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామీని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

## కంటోన్మెంట్ సమస్యలపై బిఆర్ఎస్ వినతి పత్రం

**సికింద్రాబాద్..** వెయ్యి రోజులు కాంగ్రెస్ పాలన అభిమానం అయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పిలుపుమేరకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె కృషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ ప్రజావాణి కార్యక్రమం లేకపోవడంతో పాటు ఎన్నికలు కూడా జరిగే ఆరు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృషాంక్ అన్నారు. రహదారులు గుంతలుగా మారడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బి ఆర్ ఎస్ నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీ గణేష్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కెసిఆర్ కు రాజీనామాలు కొత్త కావని, వెయ్యి రోజుల రేవంత్ రెడ్డి పాలన విఫలం చెందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సూచించారు.

## తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు

**9 మంది నిందితుల అరెస్ట్ – 1.3 కేజీల గంజాయి స్వాధీనం**

**గుంటూరు** తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి పాల్పడుతున్న 9 మంది నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

తెనాలి డిప్యూటీ తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు.

**మొదటి దశ అరెస్ట్ – నందివెలుగు జంక్షన్**

సోమవారం సాయంత్రం 6.00 గంటలకు, తెనాలి మండలంలోని నందివెలుగు జంక్షన్ వద్ద బ్రిడ్జి కింద గంజాయి విక్రయాలు, సేవనం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ??ఈ సమాచారంతో తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.ఐ. నాయబ్ రసూల్, ఎస్.ఐ ఐ. ఆనంద్, తెనాలి డిప్యూటీ తహశీల్దార్ వీర్వోలు ఓ్యూ ప్రసాద్, ఎఖీలు గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ సమక్షంలో పోలీసులు దాడి నిర్వహించారు. దాడిలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న ఎ1 నుంచి ఎ5, ఎ8, ఎ9 వరకు మొత్తం 7 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**రెండో దశ అరెస్ట్ – గుంటూరు సప్లయర్లు**

అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గంజాయిని గుంటూరుకు చెందిన వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి తెప్పిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెల్లడించారు.

నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం గుంటూరు టౌన్లోని చుట్టుగుంట ప్రాంతంలో పోలీసులు దాడి నిర్వహించి ప్రధాన సప్లయర్లు అయిన ఎ6, ఎ7 నిందితులను అరెస్ట్ చేశారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమారభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తిలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22ఎ ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోతీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది. వెంటనే ఉనీ ను రద్దు చేయక పోతే మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని అన్నారు. నిన్న అసెంబ్లీ వద్ద ఎతీబ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నాము. ప్రతి పక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబులు ప్రభుత్వం దగ్గర లేక పోవడం వల్ల ఇదంతా నాటకం అదిస్తున్న ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎతీబ నాయకులు విజయ్ మరియు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు.

### కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ ఎస్సీ విభాగం పిలుపు

# గజ్వేలుకు మారిన రాజకీయం

**మెదక్, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా గజ్వేల్ పరిధిలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ కేంద్రంగా మారింది. కాంగ్రెస్ దళిత ప్రజాప్రతినిధులు కేసీఆర్ ఫామ్ హౌస్‌ను ముట్టడిస్తామని బహిరంగంగా ప్రకటించడంతో శాసనసభ లోపలి వేడి కాస్తా నేరుగా వీధుల్లోకి వచ్చింది. స్పీకర్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అవమానించారని .. కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ అనుచరులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఎర్రవల్లి వైపు కదిలారు. కాంగ్రెస్ నేతలు నేరుగా ఫామ్ హౌస్ వైపు దూసుకురావడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ ఎమ్మెల్యేల ముట్టడి పిలుపుపై సమాచారం అందుకున్న బీఆర్ఎస్ నాయకత్వం తక్షణమే స్పందించింది. ఫామ్ హౌస్ రక్షణ కోసం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులను అక్కడికి తరలించింది. శాసనసభ సమావేశాల్లో పాల్గొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు సైతం సభ పరిణామాలను పక్కనపెట్టి ఫామ్ హౌస్ వద్దకు బయలుదేరి వెళ్లారు. బీఆర్ఎస్ కేడర్ ఫామ్ హౌస్ పరిసరాల్లో మోహరించి కాంగ్రెస్ నిరసనకారులను అడ్డుకునేందుకు సిద్ధమవడంతో, రెండు ప్రధాన పార్టీల శ్రేణుల మధ్య ముఖాముఖీ పోరుకు వేదికైంది.పరిస్థితి చేయిదాటిపోకుండా పోలీసులు ఎర్రవల్లి పరిసర ప్రాంతాల్లో భారీగా బలగాలను మోహరించారు. ఫామ్ హౌస్‌కు వెళ్లే ప్రధాన రహదారులన్నింటినీ బారికేడ్లతో మూసివేసి, విస్తృత తనిఖీలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, వారి అనుచరులను మార్గమధ్యంలోనే నిలిపివేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో పలుచోట్ల తీవ్ర తోపులాటలు చోటుచేసుకున్నాయి. ప్రతిపక్ష నేత నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిరసనలకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్ఎస్ మండిపడుతుండగా, దళిత గౌరవం కోసమే తాము ప్రశ్నిస్తున్నామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇరువర్గాల మోహరింపులు, శాంతిభద్రతల సవాళ్ల నడుమ ఈ రోజంతా తెలంగాణ రాజకీయం ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూనే భ్రమిస్తోంది. ఒకవైపు అసెంబ్లీలో ప్రతిష్టంభన, మరోవైపు క్షేత్రస్థాయిలో నేతల ముట్టడి యత్నాలతో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వైరం పరాకాష్టకు చేరింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో ఎర్రవల్లి ప్రాంతంలో తీవ్ర ఉత్కంఠ వాతావరణం కొనసాగుతోంది

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దుమారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ వద్ద దాడులు, ప్రతిదాడులకు దారితీసింది. ఓవైపు అసెంబ్లీలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగానే, తీవ్ర పరిణామాల సమాచారం అందుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీ సమావేశాల నుంచి నేరుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయల్దేరారు. స్పీకర్ వివాదం, సభలో అసెంబ్లీ గేటు వద్ద మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసుల ప్రవర్తన, అభ్యంతరకర భాషపై తదుపరి కార్యాచరణను అధినేత కేసీఆర్‌తో చర్చించి ఆయన దిశానిర్దేశం తీసుకోనున్నారు. మరోవైపు, స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నేతలు కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి పిలుపునిస్తూ వెయ్యి డప్పులతో బయల్దేరడంతో పరిస్థితి దారితప్పింది. మర్కుక్ మండలం దామరకుంట వద్ద ఫాంహౌస్ వైపు వస్తున్న కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకోవడంతో తీవ్ర ఘర్షణ చెలరేగింది. కాంగ్రెస్ నేతల వాహనాలపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్ల దాడికి పాల్పడటంతో ఇరువర్గాలు రోడ్డుపైనే తీవ్ర తోపులాటకు దిగాయి.పరిస్థితి తీవ్రం కావడంతో పోలీసులు రంగంలోకి దిగి ఫాంహౌస్ పరిసర ప్రాంతాలలో ముందస్తుగా 144 సెక్షన్ విధించారు. వెంకటాపూర్, ఎర్రవల్లి శివారు దారుల్లో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. నిరసనకారులు ఫాంహౌస్ దరిదాపుల్లోకి రాకుండా పహారా పెంచి, వందలాది మంది పోలీసులతో బందోబస్తును కట్టుదిట్టం చేశారు.



**క్రిశాంక్ అరెస్ట్**

శాసనసభ సమావేశాల వేళ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అరెస్టులు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. తాతా మధు తదితర నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు... బీఆర్ఎస్ మన్నె క్రిశాంక్ ను కూడా అరెస్ట్ చేశారు. క్రిశాంక్ నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు కార్ఖానా పోలీస్ స్టేషన్ కు తరలించారు. క్రిశాంక్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతున్నందునే బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.